## కాలుష్యం కోరల్లో బిపిఎల్

# చుట్టుపక్క గ్రామాలు

- ప్రజారోగ్యం దృశ్యా ఐటిసి ప్లాంట్ విస్తరణ నిలిపివేయాలి
- ప్రజాఆరోగ్యాన్ని హరిస్తున్న ఐటిసి 8వ ప్లాంట్
- 1/70 యాక్ట్ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రజల ఆరోగ్యాన్ని వ్యతిరేకించేలా ఐటిసి చర్యలు
- స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగ పరంగా ఎటువంటి ఉపయోగం లేదు
- సిఎస్ఆర్ నిధులను తూతూ మంత్రంగా ఖర్చు
- యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్
- జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు వినతి

**శామ్, జూలై13(కెరటం ప్రతినిధి)**

కాలుష్యం కోరల్లో బిపిఎల్ చుట్టుపక్క గ్రామాలు చిక్కుకోనున్నాయని, ప్రజారోగ్యం దృశ్యా ఐటిసి ప్లాంట్ విస్తరణ నిలిపివేయాలని, ప్రజాఆరోగ్యాన్ని ఐటిసి 8వ ప్లాంట్ హరిస్తుందని, 1/70 యాక్ట్ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రజల ఆరోగ్యాన్ని వ్యతిరేకించేలా ఐటిసి చర్యలు ఉన్నాయని, స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగ పరంగా ఎటువంటి ఉపయోగం లేదని, సిఎస్ఆర్ నిధులను తూతూ మంత్రంగా ఖర్చు చేస్తోందని యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ విమర్శించారు. ప్రజాఆరోగ్యాన్ని హరిస్తున్న ఐటిసి 8వ ప్లాంట్ ఏర్పాటును నిలిపివేయాలని యువజన కాంగ్రెస్ నిర్వహించిన ప్రెస్ మీట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ మాట్లాడుతూ.. 1970లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 500 ఎకరాల స్థలాన్ని కార్పొరేట్ పరిశ్రమ కోసం ఇచ్చారని, ఆ స్థలంలో ఐటీసీని ఏర్పాటు చేశారన్నారు. అప్పుడు పదివేల టన్నులతో ఉత్పత్తి లక్ష్యంతో ఒక్క యూనిట్ మొదలుపెట్టిన ఐటీసి 5 దశాబ్దాల కాలంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ఏడు ప్లాంట్ల స్థాయికి చేరుకుంది. మళ్ళీ ఇప్పుడు నూతనంగా 8వ దశ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు. కానీ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా, పేసా చట్టాన్ని కాదని, 1/70 యాక్ట్ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రజల ఆరోగ్యాన్ని వ్యతిరేకించేలా ఐటిసి చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఏడో దశ నుంచి 8వ ప్లాంట్ దశకు చేరుకున్నప్పటికీ ఉద్యోగుల సంఖ్య పెంచక పోవడం వల్ల స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగ పరంగా ఎటువంటి ఉపయోగం లేదన్నారు.



ఉద్యోగం సంగతి పక్కన పెడితే సిఎస్ఆర్ నిధులను తూతూ మంత్రంగా ఖర్చు చేస్తున్నారే తప్ప మెరుగైన కార్పొరేట్ వైద్యం, విద్యను అందించేందుకు ఐటిసి చర్యలు చేపట్టడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఐటిసి కర్మాగారం నుండి వెలువడే విష పూరిత నీరు గోదావరిలో కలవడంతో గోదావరి జలాలు విష పూరితమవుతున్నాయని, దీంతో గోదావరిలో ముసళ్ళు, పశువులు మరణించిన ఘటనలు ఉన్నాయని, ప్రజలు కూడా అనారోగ్యాల పాలవుతున్నారని వివరించారు. కాలుష్య కారకాలను వెదజల్లే విధంగా, నిబంధనలకు విరుద్ధంగా సారపాక ఐటీసీల నూతనంగా చేపడుతున్న ఎనిమిదో దశ ప్లాంట్ పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ కార్యక్రమాన్ని బిపిఎల్ స్కూల్ లో కాకుండా బయట ఏర్పాటు చేస్తేనే ఐటీసి వల్ల ఇబ్బందులు పడేవారు నిర్భయంగా వచ్చి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే విధంగా చూడాలని జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ కుమార్ ములకలపల్లి మండల యూత్ నాయకులు రవితేజ పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ మధు భద్రాచల టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ శ్రీను విజయ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

- సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మె సీఎం కెసిఆర్‌కు పట్టదా..?
- గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకంత చిన్నచూపు
- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు
- పంచాయతీల కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు



**శామ్, జూలై13(కెరటం ప్రతినిధి)**

పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికులు ఎనిమిది రోజులుగా వారి న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మె సీఎం కెసిఆర్‌కు పట్టదా అని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌కి గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకంత చిన్నచూపు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో 8 రోజులుగా తెలంగాణలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న సీఎం కెసిఆర్ స్పందించక పోవటం బాధ్యతా రాహిత్యం అని అన్నారు. గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ సమ్మె శిబిరం, చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవిపల్లి మండలంలో గ్రామ పంచాయతీల కార్మికులు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం వర్షాకాలంలో అపరిశుభ్రత వలన సమ్మె నేపథ్యంలో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్న దృశ్య సమ్మె విరమణకు చొరవ చూపాలని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్స్ పరిస్కారం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసి నాయకులు దుంపల అమర్ నాథ్, కిషోర్ కుమార్, సురేష్ కుమార్, రామకృష్ణ, సలీం, దుర్గ, కనకలక్ష్మి, మంజుల, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను

# భ్రష్టు పట్టిస్తున్న కేసీఆర్

- పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్న పాలకులు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జూలై13(కెరటం ప్రతినిధి)**

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టిస్తున్నడని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలు విద్యారంగానికి 15 శాతానికి పైగా నిధులు కేటాయిస్తుంటే రాష్ట్రంలో మాత్రం కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ బహుజన బిడ్డలకు విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.మన ఊరు-మన బడి గురించి గొప్పలు చెప్పుకుంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యకు బడ్జెట్ లో 20 శాతం కేటాయింపులు ఉండాలని కోఠారి కమిషన్ సూచిస్తే 9ఏండ్లుగా బడ్జెట్లో కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తున్నారని,9ఏండ్లలో స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,ప్రభుత్వ విద్యను పరిరక్షించి,ప్రైవేటు విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,వంగా రవిశంకర్,జర్పుల కళ్యాణ్,గూగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.